ప్రజాశక్తి
బుధవారం 19 ఏప్రిల్ 2023 | 8 పేజీలు







కార్యక్రమంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు

గిరిజన సంస్కృతి పరిరక్షణ అవశ్యం

పిడిఎఫ్ ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు ● ఘనంగా గిరిజనోత్సవం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : గిరిజనుల సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిడిఎఫ్ ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. అయితే పాలకుల నిర్లక్ష్యంతో వారి సంస్కృతీ సాంప్రదాయాలు రోజురోజుకూ కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఎ.కొండూరు అడ్డరోడ్డు ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఉమ్మడి కష్ణాజిల్లా గిరిజనోత్సవం కన్నుల పండువలా జరిగింది. చిన్నారులు సాంప్రదాయ గిరిజన వస్త్రాలు ధరించి చేసిన నత్యాలు ప్రేక్షకులను అలరించాయి. గిరిజన సాంప్రదాయాలు కాపాడడం కోసం గిరిజన సంస్థలపై ఐక్యరాజ్య సమితి తీర్మానించి 30 ఏళ్లవుతున్న సందర్భంగా గిరిజన ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు గిరిజన సాంప్రదాయాలను పరిరక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. మెట్ట ప్రాంతాల్లో ఉన్న అడవీ భూముల సమస్య, గిరిజన తండాల్లో కిడ్నీవ్యాధి ప్రబలడం వంటి సమస్యలను ప్రభుత్వాల దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానన్నారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి రుక్మాంగదయ్య మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడం, గిరిజన తండాల్లో కిడ్నీ వ్యాధులను నిర్మూలించడం, వైద్యం, సంక్షేమం, గిరిజనులకు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు అందజేయటం వంటి సమస్యల పరిష్కారానికి కషి చేస్తామన్నారు. గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా చేయాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ నాయకులు బి.గోపిరాజు, బి.భీమా నాయక్, బి.పిక్లా నాయక్, బి.సురేష్, ఎం.కుమార్ నాయక్, ఎం.కష్ణ ప్రసాద్, రవి కుమార్ తదితరులు మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కారానికి ఐక్యంగా కషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బి.బాలాజీ నాయక్, బి.జగన్, గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల రామకష్ణ, బి.శ్రీనివాసరావు, జడ్‌పిటిసి సభ్యులు గన్యా, సర్పంచ్‌లు గీత మహాలక్ష్మి, ఝాన్సీ, డి.లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు బి.కేశాయ, వెంకటేష్ నాయక్, జి.భలాయ, గిరిజన మహిళలు, యువకులు పాల్గొన్నారు.



గిరిజనుల నృత్య ప్రదర్శన

గృహ నిర్మాణంలో లక్ష్యాలను సాధించాలి

కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గహ నిర్మాణ పనులు ముమ్మరంగా చేపట్టి నిర్దేశించిన ప్రగతి సాధించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం మచిలీపట్నం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో గహ నిర్మాణం, రీసర్వే, స్పందన, వ్యవసాయం. ఉద్యాన, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ, ఉపాధిహామీ, పంచాయతీరాజ్ శాఖల్లో పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 93,245 గహాలు మంజూరు కాగా, ఇప్పటికి సుమారు 15 వేల గహాల నిర్మాణం పూర్తయిందని, మరో 30 వేల గహాలు బేస్మెంట్ లెవెల్ కంటే పైస్థాయిలో ఉన్నాయని తెలిపారు. రోజుకు 537 గహాలు తక్కువ కాకుండా నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. వివిధ నిర్మాణ దశల్లో మండల వారీ, లేఅవుట్ల వారీ రోజువారి నిర్దేశిత లక్ష్యాలు సాధించాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణాలు ప్రారంభించని గహాలు 2,437 ఉన్నాయని, దీనికి కారణాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమస్యలు అధిగమించి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు 109 గ్రామాల్లో 81,490 ఎకరాల (330 చకిమీ) విస్తీర్ణంలో రీసర్వే పూర్తి చేసి 13వ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ఆలయాలు, ధార్మిక సంస్థల భూముల రక్షణకు చర్యలు

- మంత్రి కొట్టు సత్యనారాయణ
- పారదర్శకంగా ఆలయాల ఆస్తులకు భద్రత
- వివాదాస్పద భూములకు త్వరలో విముక్తి
- మే 12 నుండి ఐజిఎంసి స్టేడియంలో మహాయజ్ఞం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలోని దేవాలయాలు, ధార్మిక సంస్థల భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. మంగళవారం విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం 6వ అంతస్థులోని శ్రీ మల్లిఖార్జున మహా మండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాదాస్పద దేవాలయాల భూములకు త్వరలో విముక్తి కల్పించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే పలు మార్లు అధ్యయనం చేసిన తర్వాత ప్రధానంగా దేవాదాయ భూముల వివరాల పరిశీలన అంశం, ప్రాథమిక ఆధారాలు, వివాదంలో ఉన్న భూములు, 22ఎ 1సి కింద రిజిస్టరయిన భూములు, సర్వే నంబర్‌కు సంబంధించిన సబ్ డివిజన్లు, ఎండోమెంట్, రెవెన్యూ శాఖల ఆధీనంలో ఉన్న భూములు, వివాదాలు లేని ఆస్తులు, శాశ్వతంగా భూమి భద్రత, రీసర్వే సెటిల్ మెంట్ రికార్డులు, 1బి ప్రతుల పరిశీలన, కోర్టు కేసుల విషయాలు, అన్యాక్రాంతమైన భూములు తదితర అంశాలపై మంగళవారం జరిగిన విస్తతస్థాయి సమీక్షా సమావేశంలో చర్చించామన్నారు. దేవాదాయ శాఖ ఎండోమెంట్ కమిషనర్లు, 26 జిల్లాల దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయాల ఇవోలు, అధికారులు పాల్గొన్న సమీక్షా సమావేశంలో దేవాలయాల భూముల పరిరక్షణకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 4.09 లక్షల ఎకరాలను గుర్తించిన దేవాదాయ శాఖ వాటి పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టిందన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 175 దేవాలయాల్లో పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 6 వేల చిన్న ఆలయాలకు సంబంధించి ధూప, దీప నైవేద్యాల కింద ప్రతి నెలా ఆన్‌లైన్ ద్వారా రూ.5 వేలు నేరుగా దేవాలయాల అకౌంట్లో జమ చేస్తున్నామని వివరించారు. ప్రకతి సహకరించాలని, పాడి పంటలు సమద్ధిగా పండాలని, రాష్ట్రాభివద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రతి ఒక్కరి కుటుంబాల సంక్షేమానికి మే 12 నుండి 17వ తేదీ వరకు ఆగమ శాస్త్ర విధానాలను అనుసరించి 500 మంది రుత్వికులతో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో "చండి, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం" నిర్వహిస్తామని తెలిపారు. దేవాదాయ శాఖ, టిటిడి సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి హాజరవుతారన్నారు. ఉదయం 4 నుండి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ రాత్రి 8.30 వరకు కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 5 గంటల వరకు విరామం ఉంటుందన్నారు. మహా పూర్ణాహుతితో యజ్ఞం ముగుస్తుందన్నారు. 5 రోజులపాటు జరిగే ఈ యాగంలో రోజుకో ఆలయం చొప్పున దుర్గామల్లేశ్వర స్వామి, మల్లిఖార్జున స్వామి, సత్యనారాయణ స్వామి, వెంకటేశ్వర స్వామి, సింహాచల అప్పన్న స్వామి వార్ల శాంతి కళ్యాణాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజూ సాయంత్రం వేళ సాంస్కతిక కార్యక్రమాలు, చాగంటి వారి ప్రవచనాలు ఉంటాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

రబీ ధాన్యం దిగుబడి అంచనా 1.35 లక్షల టన్నులు

ఎన్‌టిఆర్ కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : రబీ సీజన్లో ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 16,777 హెక్టార్లలో 1.35 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఈ నేపథ్యంలో పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో రైతుల నుండి ధాన్యం సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణపై మంగళవారం ఆయన నగరంలోని తన కార్యాలయంలో పౌర సరఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, సహకార, రవాణా, లీగల్ మెట్రాలజీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16,777 హెక్టార్లలో రైతులు రబీ పంటను సాగుచేసినట్లు తెలిపారు. సుమారు 1,35,060 టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిలో 206 రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు సుమారు 80 వేల టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగాను సుమారు 6 లక్షలకు పైగా గోనె సంచులు అవసరం ఉందన్నారు. గత ఖరీఫ్‌లో రైస్ మిల్లర్లకు సరఫరా చేసిన గోనె సంచులను తిరిగి ఆర్‌బికెలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2022-23లో ప్రభుత్వం ఖరీఫ్ పంటకు ప్రకటించిన విధంగా సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2,040, ఏ గ్రేడ్ రకానికి రూ.2,060 మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు.



వార్త 4లో

విజయవాడ సింగ్‌నగర్‌లో ప్రచార భేరి నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నేతలు

బిజెపి పాలనలో దేశం అధోగతి పాలు : సిపిఎం, సిపిఐ

అత్యాచారం కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి-విజయవాడ: యువతిపై సామూహిక అత్యాచారం చేసిన నిందితులకు జీవిత ఖైదు, 20 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయస్థానం మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా తెలిపిన వివరాల ప్రకారం... నున్న వాంబేకాలనికి చెందిన ధారా శ్రీకాంత్, ఏలూరు రోడ్ కొత్తవంతెనకు చెందిన చెన్నా బాబురావు, విజయవాడ వించిపేటకు చెందిన జరంగుల పవన్ కళ్యాణ్‌లపై నేరం రుజువైనందున విజయవాడ మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్ట్ జడ్జి ఐ.శైలజా దేవి ,నిందితులలో ధారా శ్రీకాంత్ కు జీవితఖైదుతో పాటు రూ.7 వేలు జరిమానా, మిగిలిన ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్ష , రూ.5 వేలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. తన కుమార్తె కనిపించడం లేదని గతేడాది ఏప్రిల్ 20న నున్న వాంబేకాలనీకి చెందిన బాధితురాలి తండ్రి నున్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సదరు ఫిర్యాదుపై నున్న పోలీస్ వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితులైన ధారా శ్రీకాంత్, బాబురావు, జరంగుల పవన్ కళ్యాణ్‌లు యువతిపై కొత్త ప్రభుత్వ వైద్యశాలలో పలు మార్లు గత ఏడాది ఏప్రిల్ 19, 20 తేదీల్లో బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులకు బాధిత యువతి గతేడాది ఏప్రిల్ 21న నున్న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో నిందితులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది.

ఎండ తీవ్రతకు అల్లాడుతున్న కూలీలు

ప్రజాశక్తి-వత్సవాయి: ఎండలు బాబోయ్ ఎండలు రోజు రోజుకి ఎండ తీవ్రతలు పెరగడంతో మండల ప్రజలు అల్లాడిపోతున్నారు ఉదయం 9 గంటలకే భగభగమంటూ ఎండ తీవ్రత పెరగడంతో కూలీలు సైతం ఉపాధి హామీ పథకం కూలీలు ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్నారు. మండలంలో 40 నాలుగు డిగ్రీలు పెరగడంతో అమ్మో ఎండలోని ఆందోళన చెందుతున్నారు మే నెలలో ఇంకా ఎలా ఉంటుందోనని చర్చించుకుంటున్నారు. ప్రయాణాలు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రయాణం చేస్తున్నారు. మరలా సాయంత్రం నాలుగు గంటల నుండి ప్రయాణాలు సాగిస్తున్నారు. మధ్యాహ్న టైంలో ఆర్ టిసి బస్సులు వెలవెల పోతున్నాయి. ఎండ వేడిమి తట్టుకోవడం కోసం సేద తీర్చుకోవడానికి కూల్ డ్రింక్ షాప్‌లు, జ్యూస్ పాయింట్లు వైపు చూస్తున్నారు.

రీ సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం మండలంలోని బండిపాలెం గ్రామములో రీసర్వేలో భాగముగా డ్రోన్ ఫ్లైను మంగళవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగముగా సర్వే టీమ్ వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో ఎన్టీఆర్ జిల్లా ఎడి సూర్యరావు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-విజయవాడ: రంజాన్ పండుగ పురస్కరించుకుని ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో నగరంలో పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి, ముస్లిం సోదరులకు నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా మంగళవారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి వారికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రపంచంలో భారత దేశానికి ఒక విశిష్టత ఉన్నదని, అన్ని మతాల సమ్మేళనము, సర్వమతాలను సమానంగా చూసేది ఒక్క భారత దేశంలోనే అని, దీని ద్వారా మత సామరస్యాన్ని చాటి చెప్పి ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. రంజాన్ పండుగకు ప్రధాన కారణం ముస్లింల పవిత్ర గ్రంథం దివ్య ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డిసిపి అజిత వేజెండ్ల, సిఎస్‌డబ్ల్యూ డిసిపిలు ఉదయరాణి, బి.రామకృష్ణ, లక్ష్మీపతి, ట్రాఫిక్ ఏడిసిపి సర్కార్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్యానగర్ సెంటర్, ఎక్స్.ఎల్.ఫ్యాక్టరీ ఏరియాలోని ప్రజలకు చేరువ వాహనం ద్వారా దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, తీసుకునే జాగ్రత్తలు ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వంటి విషయాలపై వివరించారు. మహిళా సంబంధిత నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై స్క్రీన్ పై ప్రదర్శించి, అవగాహన కల్పించారు.

కెఎల్ వర్సిటీ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్
కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 27 నుంచి మే 5వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలగా ప్రారంభమై ఈరోజు డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి చేరుకుని వేలాది విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్యాలను అందించటం విశేషమని అన్నారు. సరళమైన, సజనాత్మక విద్యా విధానం ద్వారా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో ప్రముఖ విద్యా సంస్థగా పేరు దక్కించుకుందని కొనియాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్యం, కమ్యూనికేషన్ సామర్థ్యం చాలా అవసరమని, విద్యార్థులు పరిశోధనల పట్ల మరింత శ్రద్ధ పెంచుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపనకు మౌళిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు అనేక పథకాలను రూపొందించమని చెప్పారు. రాష్ట్రంలో ఉన్నత విద్య, యువతకు ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఉన్నత విద్య కోసం మన రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని నాణ్యమైన విద్య ఇక్కడ అందుబాటులో ఉందని రామకృష్ణారెడ్డి అన్నారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేలా కె ఎల్ విద్యా సంస్థ రియపొందించిన స్కాలర్షిప్ ప్రణాళిక ఆమోదయోగ్యంగా ఉందని, ఈ విధానం ద్వారా అన్ని వర్గాల వారికి నాణ్యమైన విద్య అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా అత్యధిక ప్యాకేజీలు పొందిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ సారధి వర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు, ఎం హెచ్ ఎస్ విభాగం డీన్ డాక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న సజ్జల

15 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం



ప్రజాశక్తి-తిరువూరు: లారీలో అక్రమంగా తరలిస్తున్న 15 టన్నుల రేషన్ బియ్యంను విజిలెన్స్ సిఐ వసంత్ మంగళవారం తెల్లవారు జామున తిరువూరు మండలం అక్క పాలెం గ్రామంలో అదుపులోకి తీసుకుని తిరువూరు పోలీసులకు అప్ప గించారు. మునుకుళ్ల గ్రామానికి చెంది న చిట్యాల రామకనకచారి, గంపల గూడెం మండలం తోటమూలకు చెందిన నవీన్ లు రేషన్ బియ్యం తర లిస్తున్నట్లు సిఐ విలేకర్లకు తెలిపారు. అయితే విజిలెన్సు సిఐ పట్టుకున్న 15 టన్నుల రేషన్ బియ్యం వివరాలను వెల్లడించకుండా సివిల్ సప్లయ్ అధికా రులు దాస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులను కాపాడేందుకే వివరాలు వెల్లడించటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరువూరు నియోజ కవర్గంలో అక్రమ బియ్యం వ్యాపారు లతో సివిల్ సప్లయ్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు లాలూచి ఉందని, అందుకే నెలనెలా నియోజకవర్గ పరి ధిలో అక్రమంగా రేషన్ బియ్యం తరలి వెళు _న్నా ఏమితెలియనట్లుగా వ్యహ రిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. అందుకు నిదర్శనం విజిలెన్స్ సిఐ పట్టుకున్న బియ్యం లారీ సాయంత్రం సుమారు మూడు గంటల వరకు పోలీస్ స్టేషన్ బయట ఉంది, ఆతర్వాత ఏది ఏమైందని తహశీల్దార్ అడిగితే డిటి చెప్తారని చెప్పారు. డిటి అందుబాటులో లేకపోవడంతో ఫోన్ చేస్తే సమాధానం లేదు. ఎన్ఐని అడిగితే ఏమో మాకేమీ ఫిర్యాదు రాలేదు, లారీ ఏమైందో తెలియదని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే బియ్యం వ్యాపారులను అధికారులు కాపాడుతున్నట్లు తెలుస్తుంది.

కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని 10వ వార్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను, ఇంటింటికి చెత్త సేకరణ పరిశీలించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేది లేదు అని అన్నారు. నూటికి నూరు శాతం చెత్త సేకరణ నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డ్రెయిన్ల పూడికతీత పనులను పరిశీలించారు.కాల్వలలో దోమల మందు పిచికారి చేయించడం తో పాటు సున్నం, బ్లీచింగ్ చల్లించారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 11వ వార్డు క్యూబా మజీద్ నందు ముస్లిం సోదరులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని ఇఫ్తార్ విందును ప్రారంభించారు.

పట్టణంలోని ఖుబా మసీదు నందు టిడిపి సీనియర్ నాయకులు ముస్లిం మైనారిటీ నేత షేక్ సత్తార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందును టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్ చినబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, కన్నెబోయిన రామలక్ష్మి ప్రసాద్, మునిసిపల్ కౌన్సిలర్లు గొట్టి నాగరాజు, ఇర్రి నరసింహారావు, ఉపేందర్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి సిఎం జగన్‌కే సాధ్యమని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా 14వ సచివాలయం 31వ వార్డు శాంతినగర్‌లో మంగళవారం ఉదయభాను పర్యటించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న పాలన, గత టిడిపి పాలనలో జరిగిన తేడాను వివరించారు. ఇంటి యజమానుల అనుమతితో గోడకు, ఫోన్లకు స్టిక్కర్‌ను అంటించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న పాలనలో చెప్పిన హామీలనే కాకుండా చెప్పనవి కూడా జోడించి ఇప్పటికే 98.5 శాతం అమలు చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరామయ్య, సచివాలయ కన్వీనర్లు గింజుపల్లి కృష్ణ, దారా సుజాత, పట్టణ అనుబంధం విభాగాల అధ్యక్షులు ఆవాల భవాని, షేక్ మోహిద్దీన్, వారుగుంట్ల కొండ, స్థానిక నాయకులు మన్నే అప్పారావు, కాశీం భాష, సయ్యద్ అలీ, కమతం శ్రీను, గట్టి గుండె చంటి, కుందవరపు వెంకటేశ్వర్లు, నూరుద్దీన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో భాగంగా పుట్టే ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో అంగన్వాడి కేంద్రాల ద్వారా వైఎస్ఆర్ కిట్లను అందజేస్తున్నట్లు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు.



శాంతినగర్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే పోషక ఆహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు సక్రమంగా అందించాలని సూచించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా చిన్నారులకు జొన్నపిండి, రాగి పిండి,పల్లి చెక్క, ఎండు ఖర్జూరం, ఆటుకులు, బెల్లం తదితర పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరామయ్య, కృష్ణ పాల్గొన్నారు.



కంచికచర్లలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-కంచికచర్ల
కంచికచర్లలో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జుజ్జూరు రోడ్డు, ఫైర్ స్టేషన్ బజారు, భావనా సెంటర్లలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంటింటికీ తిరిగి పర్యటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అరాచకాలను వివరించారు. జగన్ పాలనలో ప్రశ్నించే వారి గొంతు నొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అవినీతి, అరాచక వైసిపి పాలనను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం, నాయకులు వేమా వెంకట్రావు, అన్నదాత రామకృష్ణ, గుత్తా రత్నం, షేక్ రఫీ పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంక్ పైనుండి పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-తిరువూరు
వాటర్ ట్యాంక్ పైనుండి ప్రమాదవశాత్తు కింద పడి మానసిక వికలాంగుడు మతి చెందిన సంఘటన తిరు వూరు మండలం, ఆంజనేయపురంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అల్లడి శ్రీనివాసరావు(35) గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి ట్యాక్ ఎక్కాడు. ఈ క్రమంలో కాలుజారి కిందపడి అక్కడికక్కడే మతిచెందా డు. తండ్రి మ్యాస్వేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రహరీ గోడ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి నందిగామ
మండలంలో మునగచర్ల గ్రామం నందు మంగళవారం మస్జిద్ ఏ తాజ్ కాంపౌండ్ వాలు నిర్మాణ నిమిత్తం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మరియు స్థానిక తెదేపా నేతలతో కలసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చేతులమీదుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మసీద్ కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం మరి కొద్ది రోజులలో పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విభిన్న ప్రతిభావంతుల శాఖ డిడి రామ్ కుమార్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా)

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్ కోరారు. నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం పి.వి.పి. సిద్ధార్థ కళాశాలలో యువత మత్తు పదార్థాలకు ఏ విధంగా బానిసలు అవుతారు...దానివల్ల వచ్చే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడి బి. రామ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత విభాగం ద్వారా దేశంలో 272 జిల్లాల్లో మాదకద్రవ్యాలు ఎక్కువగా తీసుకుంటున్నట్లుగా గుర్తించారన్నారు. రాష్ట్రంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, కృష్ణాజిల్లాలు ఉన్నాయన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, డివిజన్ స్థాయిలో ఆర్‌డిఒ అధ్యక్షతన కమిటీలను ఏర్పాటుచేశామన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.వి.పి. సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అగ్నిమాపక వారోత్సవాల పురస్కరించుకొని అవనిగడ్డ కేంద్రం ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫైర్ ఆఫీసర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి బంకు వద్ద ఫైర్ శాఖ సూచనల మేరకు విధివిధానాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.



పుంగనూరు ఎస్ఐను సస్పెండ్ చేయాలి

అవనిగడ్డ: చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణ ఎస్ఐ మోహన్ దళిత యువకు లపై అమానంగా ప్రవర్తించినందుకు ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని మాల మహానాడు కృష్ణా జిల్లా కన్వీనర్ దోవా గోవర్ధన్ కోరారు. అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సీలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీ బ్యానర్‌ను పోలీసులు తొలగిస్తున్న తరుణంలో కేవలం అంబేద్కర్ బ్యానర్ మాత్రమే ఎందుకు తొలగిస్తున్నారంటూ మర్యాదపూర్వకంగా ప్రశ్నించిన ఎస్సీ యువకుడుపై దురుసుగా ప్రవర్తిస్తూ నడిరోడ్డులో చేయి చేసుకున్నారన్నారు. ఎందుకు కొడుతున్నారు అంటూ నిలదీసిన మరో వ్యక్తిని బలవంతంగా పోలీస్ జీప్‌లో ఎక్కించి స్టేషన్‌కు తరలించారన్నారు. లింగారెడ్డి పాలెం సర్పంచ్ యర్రంశెట్టి శ్రీదుర్గ, పిట్ట లంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, కటికల వసంత పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

గన్నవరం: మండలంలోని వీరపనేనిగూడెంలో కోడిపందేల శిబిరంపై ఆత్కూరు పోలీసులు మంగళవారం దాడి చేశారు. వీరపనేనిగూడెం గురుకుల పాఠశాల రోడ్డులోని మామిడి తోటలో కోడిపందేలు వేస్తున్నారని సమాచారం అందటంతో ఎస్సై సూర్య శ్రీనివాస్ సిబ్బందితో దాడి చేశారు. దీనిలో 7 బైకులు, నాలుగు కార్లు, 6 కోళ్ళు, ఇద్దరు వ్యక్తులు, రూ.9వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కోడిపందేల శిబిరానికి కృష్ణాజిల్లాతో పాటు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుంచి పందెం రాయుళ్ళు వచ్చినట్లు తెలిసింది. లక్షల్లో పందేలు జరిగాయని చెబుతున్నారు. పోలీసులు వచ్చే సరికి కార్లు, బైకులు, కోళ్ళు వదిలేసి పారిపోయారు. బైకులు, కార్ల నెంబర్ల ఆధారంగా ఎక్కడి నుంచి వచ్చారో పోలీసులు ఆరా తీస్తున్నారు. బాపట్ల నుంచి కోడిపందేలు వేసేందుకు మారుమూల గ్రామమైన వీరపనేనిగూడెం వరకూ పందెం రాయుళ్ళు రావడం

గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలి

పెనమలూరు : గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఐటియు జిల్లా నాయకులు వై.నరసింహారావు, ఎపి కౌలు రైతుసంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రం కోరారు. ఉపాధి, భూమి, ఇల్లు సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి అధ్యయన యాత్రలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈనెల 14న మచిలీపట్నంలో ప్రారంభమైన జాతా పామర్రు, పమిడిముక్కల, తోట్లవల్లూరు,ఉయ్యూరు మండలాల్లో పర్యటించింది. అక్కడి నుంచి కంకిపాడు మండలంలోని గొడవర్రు గ్రామంలో మంగళవారం నాయకుల బృందం పర్యటించింది. స్థానిక సచివాలయం వెనుక చెరువు వద్ద ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కలిసి క్షేత్రస్థాయిలో వారు పడుతున్న ఇబ్బందులను నాయకులు అడిగి తెలుసుకున్నారు. జగన్నాధపురం, కోమటికుంట, క్రిస్టియన్ పేట గ్రామాల్లో నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు,టి.నరేష్, కె.కొండల బాబు, ఓ.గంగాధర్, బి.రాజేష్, ఏ.తిరుపతయ్య, పి.రంగారావు, వి.శివశంకర్, వి.మరిదాసు, వైజోజి, జి.కుమారి, ఎం.చంటిబాబు, సిహెచ్ వి రెడ్డియ, కె.నాంచారయ్య, జీవి శాస్త్రి, వై.నాగేశ్వరరావు ,జె రవి, పీతా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.మోపిదేవి : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై జరుగుతున్న పోరాటంలో భాగంగా నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర నాలుగో రోజు మంగళవారం మోపిదేవి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా కొత్తపాలెంలో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకోగా తమకు ఇంతవరకు ఉపాధి హామీ పనులు చూపించలేదని గ్రామస్తులు నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు రోజుల్లో గ్రామంలోని ఉపాధి కూలీలకు పనులు చూపించకపోతే శనివారం ఎండిఓను కలిసి సమస్యను వివరిస్తామని ప్రజలకు తెలిపారు. అలాగే కొక్కిలిగడ్డలో కూలీలను కలుసుకుని ఉపాధి కార్మికులు నష్టపోతున్న భృతిని గురించి వివరించి పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శీలం నారాయణరావు, పోలాబత్తిన మోహన్ రావు, వాకా రామచంద్రరావు, యద్దనపూడి మధు, ఎండి.కరిముల్లా, బండి ఆదిశేషు, ధోని సహదేవుడు, చిట్టా రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం మెరకనపల్లి, పెదకళ్ళేపల్లి మీదుగా సైకిల్ యాత్ర కోడూరు మండలానికి చేరుకుంది.



మాట్లాడుతున్న వై.నరసింహారావు



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

ధాన్యం రైతులకు డబ్బులు చెల్లించకపోవటం దారుణం : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి

ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతాంగానికి ధాన్యం విక్రయించినా ఆ డబ్బులు చెల్లించకుండా రాష్ట్రప్రభుత్వం తాత్సారం చేయటం దారుణమని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా ఆరోపించారు. మంగళవారం వెంట్రప్రగడలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బికెల ద్వారా ప్రతి గింజా కొనుగోలు చేస్తామని జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలన్నీ నీటి మీద రాతలు లాగానే మిగిలిపోయాయన్నారు. బస్తా రూ.1500 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించినా వ్యాపారులు రూ.1100 నుంచి రూ.1150కి మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చలసాని రమేష్ చౌదరి (చంటి), మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, కలపాల కిషోర్, దూల జమీ బాబు, సజ్జ శివకుమార్, చెరుకూరి విజయ్ కుమార్, చెరుకూరి రమేష్, కూచిపూడి సుబ్బయ్య, ఎస్.కె బాబు, బుద్దాలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షలతో వరికుప్పలకు నిప్పు

ప్రజాశక్తి కోడూరు

కోడూరు మండలం లింగారెడ్డిపాలెం పంచాయతీలో వరికుప్పలు తగలబెట్టే విష సంస్కృతి ఇంకా కొనసాగుతూనే ఉంది. గత మూడేళ్ల నుంచి ఇదే పంచాయతీలోని నక్కవానిదారి గ్రామంలో వరికుప్పలకు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. తాజాగా పక్కనే ఉన్న




లింగారెడ్డి పాలెం గ్రామానికి కూడా విస్తరించింది. సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు లింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాల్గో వార్డ్ సభ్యుడు చిట్టిప్రోలు రాజబాబుకు చెందిన వరికుప్పలకు నిప్పు పెట్టారు. రాజబాబు గ్రామంలోనే ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని వరి సాగు చేశాడు. ఇందులోని 2.10ఎకరాలకు సంబంధించి పండిన వరి పంటను రెండు కుప్పలుగా వేశాడు. సోమవారం అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు ఈ రెండు వరికుప్పలకు నిప్పు పెట్టగా, పంట మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. మంగళవారం విషయం తెలుసుకున్న బాధిత రైతు రాజబాబు పొలంలోకి వెళ్లి చూడగా రెండు కుప్పలు తగలబడి ఉండడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు కావాలనే వరికుప్పకు నిప్పు పెట్టారని బాధితుడు వాపోయాడు. ప్రమాదంలో సుమారు రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లిందని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు రాజబాబు చెప్పాడు. పోలీసులు ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకుని రైతులకు అండగా నిలవాలని, ఈ విష సంస్కృతిని పాలదోలేందుకు తగిన చర్యలు చేపట్టాలని లింగారెడ్డి పాలెం పంచాయతీ రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటం దేశంలోనేకాదు ప్రపంచ చరిత్రలోనే అరుదైన ఘనతగా నిలుస్తుందని చెప్పారు. ఇళ్ల లబ్దిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ఓ వరమన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వాలు పేదల ఇళ్లకు కేవలం'నివసించే హక్కులు ' మాత్రమే ఇచ్చాయని, ఆ ఇంటి విలువ రూ.2 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉన్నప్పటికీ ఇల్లు, ఇంటి స్థలాన్ని అమ్ముకునే స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. ఆ ఆస్తి మీద సర్వహక్కులు పొందలేని దుస్థితి ఉండేదన్నారు. ఈ నేపథ్యంలో కేవలం నామమాత్రపు రుసుముతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం పేదల రుణాలు, వడ్డీలు అన్నీ మాఫీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయిస్తూ వారి ఇంటిపై వారికి పూర్తి హక్కులు కల్పించి లబ్దిదారులకు ఓటీఎస్ పట్టాలు ఇవ్వడం ఒక విప్లవాత్మకమైన చర్యని కొనియాడారు. నవరత్న పథకాల పథకాల ద్వారా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా పామర్రు శాసనసభ్యులు కైలె అనిల్‌కుమార్ పామర్రు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేదసప్రజ, పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేసుగు వెంకటరమణకుమారి, వైసిపి నాయకులు మండలంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధ్యాన్యత ఇస్తున్నారన్నారు.



ముగిసిన జనసేన రిలే దీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ-కోడూరు ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ గత ఏడు రోజుల నుండి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో ముగిశాయి. ఈ దీక్షలో జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణతో పాటు నియోజకవర్గ నలుమూలల నుండి జనసేన పార్టీ నాయకులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం ఈ రోడ్డుని లోప భూయిష్టంగా నిర్మించిందన్నారు. అప్పట్లో అభివృద్ధి చేస్తామని చెప్పిన వైసిపి పాలకులు నాలుగేళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవటం దారుణమని ఖండించారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పూర్తిగా విఫలమయ్యారని జనసేన పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డకు విచ్చేసి బహిరంగ సభలో రోడ్డు కోసం రూ35 కోట్లు మంజూరు చేస్తున్నామని చెప్పి ఆరు నెలల కాలం పూర్తి అవుతున్న ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు నావు లు దీక్షల్లో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మరీదు శివరామకృష్ణ, రావి సౌజన్య, జిల్లా కమిటీ కార్యదర్శి గాజుల శంకర్రావు, సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, పద్యాల వెంకటప్రసాద్, మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మత్రి గంగయ్య, పోషనపు రత్న గోపాల్, చింత వెంకటేశ్వరరావు, చోడగం విమల కృష్ణ, కోన రాజశేఖర్, బచ్చు బేబీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్అండ్‌బి అధికారులను నాయకులు కలిశారు.



ర్యాలీగా వెళ్తున్న జనసేన నాయకులు

సహజ పానీయాలే మేలు

ప్రజాశక్తి-తిరువూరు: శీతల పానీయాలు-నష్టాలు అనే అంశంపై జెవివి రూపొందించిన కరపత్రాలను విస్సన్నపేట మండలం పుత్రేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.జయకుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతల పానీయాలు సేవిస్తే ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, డబ్బు కూడా వృథావుతుందన్నారు. వేసవికాలంలో కృత్రిమ పానీయాలు (కూల్ డ్రిం క్స్) ఆరోగ్యానికి అంత మంచిది కావని, వాటికి ప్రత్యామ్నాయ్యంగా మజ్జిగ, కొబ్బరి బోండం, నిమ్మరసం వంటి సహజ పానీయాలు ఆరోగ్యానికి మేలుచే స్తాయని జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి విస్సన్నపేట మండల ప్రధాన కార్యదర్శి కె.రామారావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయలు ఎం.రమేష్ పాల్గొన్నారు.



రహదారులు ప్రారంభం

ప్రజాశక్తి-సింగ్‌నగర్: రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 58వ డివిజన్ న్యూరాజరాజేశ్వరి పేటలో రూ.1.39 కోట్లతో అభివృద్ధి చేసిన రహదారులను డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ రెడ్డి, కార్పొరేటర్ ఇసరపు దేవిలతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. గతంలో రోడ్లు ఎలా ఉన్నాయి ఇప్పుడు ఎలా మారాయి అనే విషయంపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కాలనీవాసులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో కనీవినీ ఎరుగని ప్రగతిని సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల ప్రోత్సాహం, సహకారంతోనే ఇదంతా సాధ్యమైదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, ఇసరపు రాజా రమేష్, కాళ్ల ఆదినారాయణ, గుండె సుందర్‌పాల్, ప్రేమ్ కుమార్, పఠాన్ నజీన్‌ఖాన్ పాల్గొన్నారు.



అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలిన లీడింగ్ ఫైర్‌మెన్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఐదో రోజు కంచికచర్ల అగ్నిమాపక సిబ్బంది స్థానికంగా ఉన్న పలు పెట్రోల్ బంకులు, గ్యాస్ కంపెనీ గోడౌన్ వద్ద సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ప్రదర్శనలు నిర్వహించారు. కరపత్రాలను, బ్రోచర్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.పవన్‌కుమార్, బి.శ్రీను, యం.ఆశోక్, ఎస్‌కె తాజుద్దీన్, బి.సంజయ్ వర్మ, జి.వెంకట నర్సయ్య, కృష్ణారెడ్డి, షేక్ సుభాని, శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పుల్వామా ఘటనపై మోడీ సమాధానం చెప్పాలి

ఎఐసిసి సభ్యులు కొలనుకొండ శివాజీ

ప్రజాశక్తి-విజయవాడ: 40 మంది జవాన్లను పొట్టనబెట్టుకున్న పుల్వామా దాడి ఘటనపై ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని ఎఐసిసి సభ్యులు కొలనుకొండ శివాజి డిమాండ్ చేశారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడిలో ప్రభుత్వ వైఫల్యం ఉందని తేలిందని, దీనిపై జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ అనేక విమర్శలు చేశారని తెలిపారు. తాజాగా మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ రాయ్‌చౌదరీ కూడా జవాన్లను విమానంలో తరలిస్తే ప్రమాదం జరిగేది కాదని చేసిన వ్యాఖ్యానంతో కేంద్ర ప్రభుత్వ తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఘటన జరిగిన సమయంలో డిస్కవరీ ఛానెల్ షూటింగ్లో ప్రధాని మోడీ ఉన్నారని, నాలుగు గంటల తరువాత స్పందించారని ఇంతకంటే అన్యాయం ఇంకోటి లేదని విమర్శించారు. తాజాగా రాయ్‌చౌదరి చేసిన వ్యాఖ్యానాలు ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగానే భావించాల్సి వస్తుందని తెలిపారు.







బిజెపి పాలనలో దేశం అధోగతి పాలు

ప్రజాశక్తి-సింగ్‌నగర్: కేంద్రంలోని బిజెపి ఎనిమిదేళ్ల పాలనలో దేశం అధోగతి పాలైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గాభవానీ అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించితేనే దేశానికి రక్ష అన్నారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా విజయవాడ నగరంలో సాగుతున్న ప్రచార భేరిలో భాగంగా మంగళవారం 58వ డివిజన్ కృష్ణ హోటల్ సెంటర్ వద్ద సభ జరిగింది. సభకు సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కెవి భాస్కరరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా బాబూరావు, దుర్గాభవానీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల సంపదను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను హరిస్తోందన్నారు. కరోనా కష్టకాలంలోనూ ప్రజలపై భారాలు మోపారన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీని ప్రశ్నించని వైసిపి, టిడిపిని ప్రజలు క్షమించరన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా నిధులు, విభజన హామీల అమలు కోసం పోరాడాలన్నారు. ప్రచార భేరి కృష్ణ హోటల్ సెంటర్లో ప్రారంభమై శివాలయం వీధి, పిఅండ్‌టి కాలనీ, డాబా కొట్ల సెంటర్, లునా సెంటర్, లెనిన్ సెంటర్ మీదుగా వాంబే కాలనీ బస్ స్టాప్ సెంటర్‌కు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, ఎస్ కె పీరుసాహెబ్, సిహెచ్.శ్రీనివాస్, వై.సుబ్బారావు, సిపిఐ నాయకులు లంక దుర్గారావు, నక్క వీరభద్రం, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని మోడీని గద్దెదించాలని కోరుతూ ఈ నెల 23న సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ కృష్ణలంక 22వ డివిజన్‌లో ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నాయకులు తాతా సాంబయ్య, వాజా శ్రీనివాసరావు, టి.తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అన్న నినాదంతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం సిపిఎం కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, ముదిగొండ కోటేశ్వరరావు, చప్పిడి రాంబాబు, మాతంగి నాగమల్లేశ్వరరావు, ముగుడా సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి: మోడీని సాగనంపుదాం... దేశాన్ని కాపాడుకుందాం అంటూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి వాల్‌పోస్టర్‌ను వత్సవాయి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, గంగుల వెంకయ్య, కంచర్ల కొండయ్య, భూతపల్లి బిక్షం, పెంటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -నందిగామ: నందిగామ గాంధీ సెంటర్లో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఐ నందిగామ ఏరియా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, గోపి నాయక్, లాజర్, సిపిఐ నాయకులు కట్టా చామంతి, అంజిస్వామి పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం నందిగామ డివిఆర్ కాలనీ 17వ వార్డులో ప్రచారభేరి కరపత్రాలు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్ : 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కమిటీ కార్యదర్శి బి.సత్యబాబు, నాయకులు పి.రాజు, దుర్గారావు, సత్యారావు, దేవి పాల్గొన్నారు.



సింగ్‌నగర్‌లో మాట్లాడుతున్న బాబూరావు



అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: 43వ డివిజన్ ఊర్మిళ సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్డు, చర్చి రోడ్డులో అవుట్ ఫాల్ డ్రైన్ పనులు ప్రారంభమయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఏకలవ్య నగర్, నులకపేట, రెడ్డి కాలనీ, ఊర్మిళ సుబ్బారావు నగర్, ప్రజాశక్తి నగర్ కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అవుట్ ఫాల్ డ్రెయిన్ల నిర్మాణానికి రూ.1.40 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మిలకు స్థానిక కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



సిఐటియు నాయకుడు బాలవీరయ్య మృతి

ప్రజాశక్తి-సింగ్‌నగర్: విజయవాడ రైల్వేస్టేషన్ ఆటో యూనియన్ నాయకుడు లక్ష్మీశెట్టి బాలవీరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కృష్ణ హోటల్ సెంటర్‌లోని రామాలయం గుడి వద్ద ఉన్న ఆయన స్వగృహంలో సోమవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, సుధాకర్, నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, ఎస్‌కె పీరు సాహెబ్, ఎస్‌కె నిజాముద్దీన్ మంగళవారం బాలవీరయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ బాలవీరయ్య విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఆటో కార్మికుల సమస్యలపై పోరాడేవారన్నారు. చెత్త ఫ్యాక్టరీని ఎత్తివేయాలని, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, చెత్త పన్ను రద్దు చేయాలని పోరాడారన్నారు. బాలవీరయ్య భార్య కాశమ్మ సిపిఎం సభ్యురాలిగా కొనసాగుతున్నారని, కుటుంబసభ్యులు సానుభూతిపరులుగా ఉన్నారని తెలిపారు.





రాంప్రదీప్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-తిరువూరు

ఇటీవలే మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డుకు ఎంపికైన తిరువూరు మండల పరిధిలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, జెవివి ప్రతినిధి ఎం.రాంప్రదీప్‌కు మరో ప్రశంసాపత్రం దక్కింది. విద్యాశాఖ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యవ స్థాపక మనస్తత్వ అభివద్ధి కార్యక్ర మం(ఈఎండిపి)లో రిసోర్సు పర్సన్ గా వ్యవహరిస్తున్న ఆయన పలువురు ఉ పాధ్యాయులకు విద్యార్థులకు నాయ కత్వ లక్షణాలపై శిక్షణ ఇచ్చిన నేపధ్యా న్ని పురస్కరించుకుని ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎస్ సిఆర్ టిఈ డైరె క్టర్ బి.ప్రతాపరెడ్డి జారీచేసిన ప్రశంసా పత్రాన్ని మంగళవారం గంపలగూడెం మండలంలోని పెదకొమిర గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో జిల్లా సమన్వ యకర్త జె.భానుకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.శైలజ అందజేశారు. ఈ సందర్భంగా ఇదే అంశంపై విద్యా ర్థులకు ఆన్లైన్ పరీక్ష నిర్వహించి, ప్రతి భ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు.

హై లైఫ్ బ్రైడ్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని హోటల్ నోవాటెల్‌లో హై లైఫ్ బ్రైడ్స్ పేరుతో వివాహ ఫ్యాషన్ వస్త్ర ప్రదర్శన మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ప్రముఖ నటి కామాక్షి భాస్కర్ల, మిస్ తెలంగాణ-2023 ఉర్మిల చౌహాన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వాహకులు డొమినిక్ మాట్లాడుతూ వివాహ ఫ్యాషన్‌లకు సంబంధించి అన్ని రకాలైన బ్రాండ్‌లతో కూడిన వస్త్రాలు ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ప్రదర్శన ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రదర్శనలో వెడ్డింగ్ ఫ్యాషన్ జ్యూయలరీ, బ్రైడల్ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు ఉంటాయని తెలిపారు.



ఓటమి భయంతోనే లోకేష్‌పై అసత్య ప్రచారం : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వైసీపీ నాయకులు ఓటమి భయంతోనే 'దళితులు పీకిందేమీ లేదు' అనే పేరుతో నారా లోకేష్ పై అసత్య ప్రచారాన్ని ప్రారంభించారని టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక లక్ష్మీటాకీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ అనని మాటలు అన్నట్లుగా ఫొటోలు, మాటలు మార్ఫింగ్ చేసి చిల్లర రాజకీయాలకు తెరలేపారని ఖండించారు. దళితులకు తెలుగుదేశం పార్టీ అత్యంత గౌరవాన్ని కల్పించి సంక్షేమాన్ని అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచి సమాజంలో వారికి



నిరసన తెలియజేస్తున్న టిడిపి ఎస్సీ విభాగం నాయకులు

రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాన్ని కల్పించిందన్నారు. వైసీపీ పార్టీ వారిని కేవలం ఓటర్లుగా చూస్తూ వారిపై దాడులు, హత్యలు చేయిస్తూ ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. ఇంకా వైసీపీ విషప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో ఈ ప్రజలు లేరని తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ విషప్రచారాన్ని ఆపకపోతే ప్రజాగ్రహాన్ని చవిచూడక తప్పబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి గోపిచంద్ , మోటమర్రి బాబా ప్రసాద్, పిప్పళ్ళ వెంకట కాంతా రావు, పార్లమెంట్ ఎస్సి సెల్ ఆదినారాయణ, బత్తిన దాస్,గుమ్మడి విద్యాసాగర్,గోకుల్ శివ, వసంత కుమారి,చిన్నం శేఖర్,చిట్టూరి యువరాజు, లింగం విజయ్, సలీం, అయ్యప్ప, శివకోటి రాజేంద్ర ప్రసాద్, తిరుమాని నారాయణ,చీలి సుమన్, శామ్యూల్, చౌదరి, కిలాని అచ్చన్నాయుడు, సుంకర నవీన్ కుమార్ (చిన్ని), వడ్లమూడి వెంకట సుబ్బారావు, అంజి, మరియు ఎస్సి సెల్ నాయకులు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఏ వంశీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్)

బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు మేరి సుధా కుమారుడు పాలక్ బి.ఫార్మసీ



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైసిపి నాయకులు

చదువుతున్నారు. ఫీజు నిమిత్తం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. మంగళవారం వైసిపి నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాలక్ తల్లిదండ్రులు వంశీ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, వైసీపీ జిల్లా కార్యదర్శి కోడేబోయిన బాబి, పిఎసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా, ఆత్మూరి బాలాజీ, ఎంపీటీసీ దూసరి నిర్మల, సచివాలయ కన్వీనర్లు రాయి శివ పార్వతి, మోర్ల ఆంజనేయులు,పంచాయతీ బోర్డు మెంబర్ చాంద్ర బుజ్జి, వేము సిలువరాజు, గండి చిన్నారావు, గండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ప్రతిరోజూ 3300 కూలీలతో ఉపాధి పనులు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి రోజూ సుమారుగా 3300 జాబ్ కార్డులు కలిగిన కూలీలతో పనులు చేయిస్తున్నామని ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. ఉంగుటూరు మండలం వెన్నూతల గ్రామంలో ఉపాధి పథకం ద్వారా జరుగుతున్న పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ మస్తర్లు వేసిన వారితోనే పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.అమీర్ బాష,ఇఒ (పిఆర్,ఆర్‌డి), ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.శ్రీదేవి, మేట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

తాగునీటి కొరత లేకుండా చూడాలి

టెలీకాన్ఫరెన్స్‌లో కృష్ణా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రణాళిక బద్ధంగా నిర్ణీత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, డిఆర్ఒ, జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో 10 మండలాల్లో వైఎస్సార్ జగనన్న గృహాల నిర్మాణంలో వెనుకబడి ఉన్నాయన్నారు. ఆయా మండలాల్లో పురోగతి సాధించేందుకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవోలు, తహశీల్దార్లు, గృహ నిర్మాణ సంస్థ అధికారులు బాధ్యత వహించి సంయుక్త కలెక్టర్తో సమన్వయం చేసుకొని వాటిని అధిగమించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తక్కువ పురోగతి ఉన్న మండలాలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పర్యటించి అక్కడి స్థితిగతులను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు తీవ్రంగా కృషి చేయాలన్నారు. జగనన్న లేఔట్లలో నీరు, విద్యుత్తు, రహదారులు సిమెంటు, ఇసుక, ఇనుము తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గృహ లబ్ధిదారులైన మహిళలకు బ్యాంకు రుణాలను సకాలంలో అందజేసేందుకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. వారిలో విశ్వాసం నింపి వారు గృహాలు నిర్మించుకునేందుకు వీలుగా ప్రోత్సహించాలన్నారు. టిడ్కో గహాలు వచ్చే నెలలోగా పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి కావాలన్నారు. వాటికి సంబంధించి విద్యుత్తు, ఆర్థిక పరమైన సమస్యలను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. రహదారులు, నీరు తదితర మౌలిక వసతులు సమకూర్చేందుకు సంబంధిత ఎంపీడీవోలు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలో రీ సర్వే చేసిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను నిర్ణీత లక్ష్యం మేరకు పూర్తిగా ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుధ్యం మెరుగుదలకు ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. మచిలీపట్నం నగరానికి ఓడరేవు సంబంధంగా చాలామంది ప్రజలు వస్తుంటారని నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అన్ని రహదారులు చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, ఆక్రమణలు తొలగించాలని, మురికి కాలువలు పూడిక తీసివేయాలని సూచించారు. రహదారులకు అడ్డంగా ఎక్కడ బడితే అక్కడ ఇసుక, రాళ్లు ఉంచకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సరఫరా చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, పలువురు జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



ఘనంగా వాణీ విద్యానికేతన్ 34వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్‌జంక్షన్)

బాపులపాడు వీరవల్లి వాణీ విద్యానికేతన్ 34వ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు విజయవాడ కమాండ్ కంట్రోల్ ,ఐటి , సైబర్ విభాగం ఎస్ ఐ వాసిరెడ్డి శ్రీనివాసరావు , గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు ప్రముఖులు గుండపనేని ఉమావరప్రసాద్, నందమూరి కృష్ణప్రసాద్, కోడేబోయిన బాబీ, ప్రిన్సిపాల్ నందిగం రవికుమార్ పాల్గొన్నారు. ముఖ్య అతిధులు జ్యోతిప్రజల్వన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. విచ్చేసిన అహుతులు, విద్యార్థుల తల్లిదండ్రులకు నందిగం రమాసులోచన వార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం పిన్సిపాల్ నందిగం రవికుమార్ మాట్లాడారు. 34 ఏళ్ల క్రితం చిన్నగా ప్రారంభమైన పాఠశాల అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఎంతో మంది భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాని వెల్లడించారు. గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల ఫస్ట్ మార్కులు సాధించిన కె.భువనేశ్వరి 586/600, కె. ధనశ్రీ 580/600, ఎం.సంతోష్ 576 /600, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ విద్యా సంవత్సరంలో వివిధ అంశాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. వీరవల్లి గ్రామంలో వాణి స్కూల్ ఏర్పాటు చేసి భావితరాలు భవిష్యత్తుకు బాటలు వేస్తూ విద్యావ్యాప్తికి నందగం రవికుమార్ మాష్టార్ విశేషమైన కషి చేస్తున్నారని సర్పంచ్ పిల్లా అనితా రామారావు కొనియాడారు. విద్యార్థులు వేసవి శెలవులను సద్వినియోగం చేసుకోవాలని స్మార్ట్ ఫోన్లు అవసరమైన మేరకు ఉపయోగించుకోవాలని మాజీ సర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్ అన్నారు. విజయవాడ కమాండ్ కంట్రోల్ , ఐటి, సైబర్ విభాగం ఎస్ ఐ వాసిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడితే సమయం దుర్వినియోగమవుతుందన్నారు. చెడు అంశాలకు బానిస అయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. సైబర్ నేరాల పట్ల కూడా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు



మాట్లాడుతున్న వాసిరెడ్డి శ్రీనివాసరావు

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అమరావతి జెఎసి కృష్ణాజిల్లా చైర్మన్ సతీష్‌కుమార్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు చెల్లించాలనీ, పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, నాలుగు డిఎల ఎరియర్స్ చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అమరావతి జేఏసీ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. కృష్ణా జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ టి.సతీష్ కుమార్ మాట్లాడుతూ తమ



నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

డిమాండ్ల సాధన కోసం మలిదశ ఉద్యమ కార్యాచరణకులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వివిధ రూపాల్లో తమ నిరసనను తెలియజేస్తున్నామన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా నల్లరిబ్బన్లు ధరించి విధులకు హాజరు అవడం,అనంతరం ఒక రోజు సెల్ డౌన్ కార్యక్రమం చేపట్టి నిరసనను విజయవంతం చేశామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉధృతం చేస్తామని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు పి.సత్యనారాయణ మాట్లాడుతూ పరిష్కారం కోసం బొప్పరాజు వెంకటేశ్వర్లు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా ఎంతటి ఉద్యమానికైనా ఎలాంటి నిరసనలైనా చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎపి ఆర్ ఎస్ ఏ జిల్లా సెక్రటరీ ఎం.వి.శ్యామ్‌నాథ్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకూ నిరసనలు ఆపే ప్రసక్తే లేదన్నారు. కలెక్టరేట్ ప్రెసిడెంట్ పామర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఏపీ జేఏసీ సెక్రటరీ వై.వి.రావు, కోశాధికారి విజయ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు, యాకూబ్, కృష్ణమూర్తి, బేగ్, సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సంఘీభావాన్ని తెలిపారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి

మండల కేంద్రమైన మోపిదేవిలో అఖిలభారత యాదవ



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ సిహెచ్.పద్మ

సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొరిపర్తి రవికాంత్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్సై సిహెచ్ పద్మ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎస్సై పద్మకు నిర్వాహకులు జ్ఞాపికను అందజేశారు. దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీని చేపట్టిన యాదవ సంఘం సభ్యులను ఎస్ఐ పద్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు కొలుసు శివ రాజేష్, గొరిపర్తి వీర రాఘవయ్య, గొరిపర్తి సత్యనారాయణ (కటారి), పల్లపోతుల లయ హాసిని, డొక్కు మురళి, బట్టు నాని బాలాజీ, కారుమూరి గోపి, కొలుసు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



'తూర్పు'లో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం తూర్పు నియోజక వర్గ పరిధిలోని 12వ డివిజన్‌లోని ట్రెజరీ ఎంప్లాయిస్ కాలనీ, 14వ డివిజన్‌లోని కరెన్సీనగర్ తదితర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ప్రధాన, అంతర్గత రోడ్లపై పారిశుధ్య నిర్వహణ విధానం, సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదల విధాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈపర్యటనలో 12వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి శివ సాయి ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, సచివాలయ, ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ కోర్టులో 24 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ మొబైల్ కోర్టు న్యాయమూర్తి యు. రామ్మోహన్ మంగళవారం సర్కిల్-3 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 24 మందిపై కేసులు నమోదు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. వీటిలో



ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న, విచ్చలవిడిగా పశువులను రోడ్ల పైకి వదిలివేసే, రోడ్లపై చెత్త వేసే వారికి న్యాయమూర్తి రూ.11,440 జరిమానా విధించారు. మరోసారి నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్-3 ఎం.కృష్ణ, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజరఉల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఉరుసు మహోత్సవంలో వెలంపల్లి

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురంలోని హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గాలో నిర్వహించిన 435వ ఉరుసు మహోత్సవంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. దుర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

బాలుడి మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి - విజయవాడ : గుణదల రైల్వే గేటు సమీపంలోని మూడు వంతెనల వద్ద రైవస్ కాల్వలో దూకి గల్లంతైన వినంపూడి రోహిత్ (14) మృతదేహాన్ని మంగళవారం సాయంత్రం 6వ బెటాలియన్ ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది వెలికితీసినట్లు ఆర్‌ఎస్ఐ ఎం.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం కాల్వలో దూకిన రోహిత్ మృతదేహాన్ని విజయవాడ సమీపంలోని నిడమానూరు రైల్వే గేటు సమీపంలో కనుగొని వెలికితీసినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిసిపి అజిత

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా లా అండ్ ఆర్డర్ డిసిపిగా బాధ్యతలు చేపట్టిన అజిత మేజండ్ల మంగళవారం కలెక్టర్ ఎస్.డిల్లీరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఇటీవల పోలీస్ శాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపురం ఎపిఎస్‌పి 14వ బెటానియన్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను ప్రభుత్వం ఎన్‌టిఆర్ జిల్లా లా అండ్ ఆర్డర్ డిసిపిగా బదిలీ చేసింది.



డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన అజిత వేజండ్లను కలెక్టర్ అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా యంత్రాంగం పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

లైఫ్‌గార్డ్ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ

నగర పాలక సంస్థ పరిధిలోని స్విమ్మింగ్ పూల్స్‌లో తాత్కాలిక పద్ధతిన నెలకు రూ.12 వేల గౌరవ వేతనంపై లైఫ్ గార్డులుగా (4 ఖాళీలు) పనిచేసేందుకు అర్హుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పోర్ట్స్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత, 18 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు, స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా లైఫ్ సేవింగ్ సిమ్మింగ్ కోర్స్ సర్టిఫికెట్ లేదా తత్సమానమైన సర్టిఫికెట్, మూడేళ్ల అనుభవం, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు అన్ని వివరాలతో తమ బయోడేటాను తగిన సర్టిఫికెట్లతో జత చేసి విజయవాడ ఎంజి రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలోని స్పోర్ట్స్ విభాగంలో ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు స్వయంగా అందజేయాలని కోరారు.

23న ఎంజె నాయుడు హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఈనెల 23వ తేదీ ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రఖ్యాత ఎం.జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు సత్యనారాయణపురం కొమ్ముువారి వీధిలోని విహెచ్‌పి కార్యాలయ ఆవరణలో ఉచిత అధునాతన మెగా వైద్య సేవా శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎముకలు, కీళ్ల, నరాలు, కండరాల సమస్యలపై ఈ వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.జె.నాయుడు, డాక్టర్ రవితేజ, డాక్టర్ వంశీకృష్ణ వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

నోటీసు

నా క్లయింటు అయిన మాదంశెట్టి వెంకట కృష్ణారావు తండ్రి, లేటు వెంకటేశ్వర్లు, నివాసం: కొణత మాత్మకూరు గ్రామం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఎ.పి అను వారు యాదాల మరియమ్మ భర్త లేటు అర్లప్ప, నివాసం: నందిగామ పట్టణం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, అర్లప్ప గారి అనగా యాదాల మరియమ్మ గారి భర్త జీవించి యుండగా నందిగామ సబ్ రిజిష్టారు వారి ఆఫీసు ఫెయిల్ 1వ పుస్తకం 125/2013రు గా విక్రయ దస్తావేజు ద్వారా చింతల రాజ్యలక్ష్మి భర్త నరసింహారావు గారి వద్ద నుండి నందిగామ మండలం, నందిగామ నగర్ పంచాయితీ ఏరియాలో నందిగామ పట్టణం తాలూకు ఆర్.యస్.నెం.616/1రు దాఖలా 121 చదరపు గజముల స్థలము అందులో నిర్మించి యున్న ఇల్లు డోర్.నెం.4-8ఎ ఇల్లు క్రయం పొంది యున్నారు. సదరు యాదాల మరియమ్మ గారి భర్త వారి స్వాధీన సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ వారు ది.24-10-2022వ తేదిన మరణించి యున్నారు. వారి మరణానంతరం సదరు ఆస్తి వారి భార్య అయిన యాదాల మరియమ్మ గారికి భర్త ద్వారా సంక్రమించబడి వారు నా క్లయింటు అయిన మాదంశెట్టి వెంకట కృష్ణారావు కు విక్రయించి యున్నారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరములు ఎవరికైనా యున్న యెడల క్రింది చిరునామా ఫోన్ నెం.9848739316కు పదిరోజులలోగా తెలుపగలరు. అభ్యంతరము ఏవి పదిరోజులలోగా రాని యెడల సదరు ఆస్తి పై జరుగు లావాదేవీల పై ఎట్టి క్లాయిములు చెల్లనేరవు.

షెడ్యూలు: నందిగామ మండలం, నందిగామ నగర్ పంచాయితీ ఏరియాలో నందిగామ పట్టణం తాలూకు ఆర్.యస్.నెం.616/1రు దాఖలా 121 చదరపు గజముల స్థలము అందులో నిర్మించి యున్న ఇంటికి హద్దులు: తూర్పు: రోడ్డు
దక్షిణం:చిరుమామిళ్ళ వేణుబాబు వగైరాలు స్థలం
పడమర:గుండా అప్పారావు గారి ఇళ్ళస్థలం
ఉత్తరం:రోడ్డు

ఇట్లు
యస్.యమ్.కె.ఆజాద్,
న్యాయవాది, నందిగామ,
సెల్:9848739316

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా, నందిగామ మండలం, పట్టణం హనుమంతుపాలెం గ్రామ వాస్తవ్యురాలు Gadiparthi Rada W/o Radakrishna ఆధార్ నెం.6280 2302 2864 ప్రకారం 01.01.1975 వ తేదీన జన్మించి ఉన్నారు. వీరు పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోగా సదరు పాస్ పోర్టు నెం. W8491377 నందు పుట్టిన తేది 01.01.1970, మరియు ఇంటి పేరు Gadiparti తప్పుగా వచ్చినది. కావున పుట్టిన తేదీ 01.01.1975, ఇంటి పేరు Gadiparthi Rada W/o Radakrishna గా సరి చేసి, నూతన పాస్‌పోర్టు మంజూరు చేయగలరని ఇందుమూలంగా తమ ఘనతను మిక్కిలి ప్రార్థిస్తూ తెలియజేసుకోవటమైనది. ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు.

ఇట్లు
గాడిపర్తి రాధ, భర్త రాధాకృష్ణ

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణాజిల్లా, నందిగామ మండలం, పట్టణం హనుమంతుపాలెం గ్రామ వాస్తవ్యులు గాడిపర్తి రాధాకృష్ణ Gadiparthi Radakrishna ఆధార్ నెం.7553 7091 7801 ప్రకారం 01.01.1970 వ తేదీన జన్మించి ఉన్నారు. వీరు పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోగా సదరు పాస్ పోర్టు నెం. W8490963 నందు ఇంటి పేరు Gadiparti గా తప్పుగా వచ్చినది. Gadiparthi Radakrishna గా సరి చేసి నూతన పాస్‌పోర్టు మంజూరు చేయగలరని ఇందుమూలంగా తమ ఘనతను మిక్కిలి ప్రార్థిస్తూ తెలియజేసుకోవటమైనది. ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు.

ఇట్లు
గాడిపర్తి రాధాకృష్ణ

IN THE COURT OF THE HON□BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No. 829/2019 in A.O.P.No.23/2014

Between:
M/s.Shriram Transport Finance Co.Ltd., Rep.by its Authorized Signatory ...D.Hr/Claimant

Vs

1.Boddu Venkateswaramma
2.Boddu Venkata Ramana ...J.Drs/Respondents

NOTICE TO JDR-1 and JDR-2/RESPONDENTS

1.Boddu Venkateswaramma, W/o Krishna, R/o.D.No.4-25, Tadanki Village, Pamidimukkala Mandal, Krishna Dist-521250.
2.Boddu Venkata Ramana, S/o Koteswara Rao, R/o.D.No.2-199, Tadanki Village, Pamidimukkala Mandal, Krishna Dist-521250.

Take notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR-1 and JDR-2. The same is posted to 24-04-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10-30A.M. failing which the matter will be decided in your absence by the Hon□ble Court.

(By order of the Hon□ble Court)
KASIPOGU SIVAIAH,B.A.,L.L.B
Advocate,D.No:5-105A,
Kankipadu Post and Mandal,
Krishna District-521151
Cell No:9866591274.

IN THE PRL. FAMILY COURT CUM IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE COURT :: VIJAYAWADA
CRLMP NO.108/23 OF COP NO.662/2018

Between:
1. Mahali Sujatha
2. Mahali Hemalatha
3. Mahali Lakshmi Priya 2 and 3 are beaing minors, mother natural guardian. ... Petitioners

AND

Mahali Srinivasa Raju, S/o Venkata Raju, R/o. D.No.4-36, Mudunuru Village, Vyyuru Mandal, Krishna Dist. .... Respondent

పై నెంబరు పిటీషన్‌లోని రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ యొక్క హాజరు నిమిత్తము ది.02-05-2023నకు వాయిదా అయివున్నది. కావున మీరు ది.02-05-2023న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పిటిషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// BY COURT ORDER ///
Mahali Sujatha
Petitioners

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా నందిగామ గ్రామ కాపురస్తురాలు మద్దినేని విజయలక్ష్మి భర్త నాగేశ్వరరావు సంబంధించిన RoR డాక్యుమెంట్స్ పోయినవి.వత్సవాయి మండలం భీమవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 260/1 లో 5.00 యకరాల విస్తీర్ణం కలదు. ఖాతా నెంబరు 407. 2023 ఏప్రిల్ వ 2 తేదీన నందిగామ గాంధీ సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం బైక్ పై వెళ్తుండగా మార్గ మధ్యలో సదర డాక్యుమెంట్స్ జారిపోయినవి. డాక్యుమెంట్స్ దొరికిన యడల 9948449889 సెల్ నెంబర్ కి ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషిన పారితోషికం ఇవ్వబడును.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
EP No. 188 of 2022
in
ACP No. 04 of 2012

Between:
Kapil Chits (Kosta) Pvt. Ltd
Vijayawada-2 Branch, Vijayawada
Rep. by It's Assistant Divisional Manager,
E. Naga Raju. **... DHR**

AND

Konudula Ravi Kumari and others **... JDRS**

Notice to JDR No. 4.

Mallela Vani, W/o. Donelli Ratna Sekhar, Senior Assistant, Asst. Sugar N Cane Commissioner Office, Tanuku, R/o. D. No. 53-5-355, Christurajapuram, Vijayawada, NTR District. **... (JDR No. 4)**

Please take notice that the above Execution Petition had filed for Attachment of your salary for recovery of EP amount and the Hon'ble Court ordered notice to you and posted the matter to 01-05-2023 for your appearance. So you are here by requested to appear before the Hon'ble Principal Junior Civil Judge Court at Vijayawada to answer the execution Petition on 01-05-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Principal Junior Civil Judge, Vijayawada)
A.PRASOON KUMAR
Advocate, D.No.25-104,
Yanamalakuduru, Vijayawada-7
Date of Adjournment: 01-05-2023
Vijayawada
15-04-2023

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 27/2012
ఇన్ ఓ.ఎస్.నెం. 129/2009

బిట్వీన్:
గాదె కోటిరెడ్డి **...డి. హెచ్. ఆర్**
మరియు
అప్పిరెడ్డి రాజారెడ్డి **...జె.డి. ఆర్**

పై తెలిపిన జె.డి.ఆర్.కు చెందిన ఈ దిగువ తెలిపిన ఆస్థిని శ్రీ కోర్టు వారు పై తెలిపిన ఇ.పి. బాకీ నిమిత్తంగా **ది.05-05-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ బహిరంగ వేలం వేయుదురు.** కావున పాట దారులు సదరు తేదీన వేలమునకు హాజరయ్యి పాడుకొనవచ్చును.

షెడ్యూలు

కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, మైలవరం మండలం, దాసుళ్లపాలెం గ్రామంలోని ఆర్.యస్.నెం. 131/3 దాఖలా య.3-32 సెంట్లు మెరక భూమి, పై తెలిపిన జె.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండి, ఈ బాకీ క్రింద జప్తు కాబడి, వేలం కాబడుచున్న ఆస్థికి హద్దులు:
తూర్పు: పి.వెంకట శ్రీలక్ష్మి గారి భూమి.
దక్షిణం: ఎ.రాజా రెడ్డి గారి భూమి.
పడమర: సి.హెచ్.వెంకటేశ్వరరెడ్డి గారి భూమి.
ఉత్తరం: బి.వనిత గారి భూమి.

డి.హెచ్.ఆర్.విలువ : రూ.6,00,000/-
అమీనా విలువ : రూ.6,00,000/-
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గంగవెల్లి రాంబాబు
నూజివీడు, డి.హెచ్.ఆర్.తరుపు న్యాయవాది,
18-4-2023. నూజివీడు, ఏలూరు జిల్లా.

టిడిపి ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-పెదపారుపూడి

రంజాన్ పర్వదినాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని పామర్రు తెదేపా ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం వెంట్రప్రగడ, లక్ష్మీపురం



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న టిడిపి నాయకులు

మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. చలసాని వాసు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. తెదేపా పార్టీ ముస్లింల బలోపేతానికి, అభివృద్ధికి అని విధాల కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, కార్యదర్శి ముక్కు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, మాజీ ఎంపిపి కాజా విజయలక్ష్మి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

చలివేంద్రం ప్రారంభం

గుడివాడ : వేసవి సీజన్ లో ప్రజల ఆరోగ్య సంరక్షణకు యలవర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేస్తున్నామని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ సెంటర్‌లో యలవర్తి సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూలింగ్ మినరల్ వాటర్



చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యలవర్తి యువసేన కన్వీనర్ మిక్కిలినేని రమేష్, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, టిడిపి నేతలు వడ్డాది నాగరాజు, భవాని, యలవర్తి సేన సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బూరగడ్డ పుట్టిన రోజు వేడుకలు

గుడివాడ : గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పుట్టినరోజు కార్యక్రమాలను అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుడివాడ ఎజికే స్కూల్ సెంటర్లో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ శిబిరంలో పార్టీ నేతలతో కలిసి శ్రీకాంత్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను జనసేన జిల్లా నాయకులు పాలంకి సారథి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, మీరా షరీఫ్, వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు

గుడివాడ : ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా ఏలూరు రోడ్డులోని వెంకటేశ్వర రెస్ట్ హోం వద్ద టిడిపి నాయకుడు గుత్తా చంటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో భాగంగా మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన టిడిపి నేత చంటిను రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం ప్రకాష్ దాస్, అడుసుమిల్లి లక్ష్మణరావు, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెనిగండ్ల రాము




కలెక్టర్‌ను కలిసిన ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నాయకులు

జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కండి

ఎపిఎన్‌జిఒ నేతలను కోరిన కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా)

సమిష్టిగా కలిసి పని చేసి జిల్లా సమాగ్రాభివద్ది సాధిద్దామని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు ఎపి ఎన్జీ ఓ స్ నాయకులకు సూచించారు. కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.రాజా బాబుని ఎపి ఎన్ జి ఓ స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా



కలెక్టర్‌ర్‌ను కలిసిన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు మాట్లాడుతూ జిల్లా సమాగ్రాభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామన్నారు. దీనికి ఉద్యోగులందరూ సహకరించాలని సూచించారు. జిల్లా స్టాప్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని సంఘ నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన కలక్టర్ త్వరనే సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలక్టర్ ను కలసిన వారిలో ఎ.పి.ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షలు ఉల్లి కృష్ణ, కార్యదర్శి ఎ. వెంకటేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యకులు ఆకురి శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు గౌరి, రామ దేవి, ఆర్. హేమ ప్రకాష్, మచిపట్నం నగర అధ్యక్షులు లక్ష్మణ రావు, ఎ.జె. జయకర్, ఇతర సంఘ నాయకులు ఉన్నారు.

అంబేద్కర్ చిత్ర పటం బహూకరణ

కృష్ణాజిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.రాజా బాబుని ఎస్ సి వెల్ఫేర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేసి అంబేద్కర్ చిత్ర పటాన్ని బహూకరించారు. అభినందలు తెలియజేసిన వారిలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రా సునీల్ కుమార్, మద్దాల కృష్ణ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వరరావు, . కొసనం క్రాంతి కుమార్, జాయింట్ సెక్రటరీ పాగోలు జ్యోతీబసు, . కంచర్ల శ్రీనివాస రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ యేలేటి హనుమంత రావు, ఎల్ ఐ సి రిటైర్డ్ ఎస్ సి ఉద్యోగ నాయకులు వేము కోటేశ్వర రావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తమ్ము శ్రీనివాసరావు, సామాజిక వేత్త బేతపూడి మనోహర్ తదితరులు ఉన్నారు.

కరకట్టపై సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి ఘంటసాల

ఘంటసాల మండల పరిధి శ్రీకాకుళంలో తాడికొండ చిన్న ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో రూ.90 వేలుతో 35 సిమెంట్ బల్లలను



బల్లలు ఏర్పాటుచేస్తున్న దృశ్యం

మంగళవారం ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం గ్రామంలో తాడికొండ చిన్న ఫ్రెండ్ సర్కిల్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, యువత, ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా కరకట్టపై విజయవాడ రోడ్డు, అవనిగడ్డ రోడ్డు, వీరమాచినేనివారి పాలెం, బిసి కాలనీ, శీలంవారి పాలెం, తెలుగురావు పాలెం, కొడాలి రోడ్డులో రూ.90 వేలుతో 35 సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాడికొండ చిన్న ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పాల్గొన్నారు.

పాపవినాశనం వెల్ఫేర్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి ఘంటసాల

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉన్న ఈ బీసీ నేస్తం పథకానికి నమోదు చేయకుండా తాము ఇచ్చిన అర్జీని వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పక్కన పడేశారని పాపవినాశనం గ్రామానికి చెందిన సుంకర అనిత ఆవేదన వ్యక్తంచేశారు. ఈమేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఎంపీడీవో కె.వి.సుబ్బారావుకి ఫిర్యాదుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం 45 సంవత్సరాలు దాటిన మహిళలకు అందించే ఈ - బీసీ నేస్తం పథకానికి అనిత అర్హురాలైనప్పటికీ, అనిత కుమారుడు అందించిన అర్జీని వెల్ఫేర్ అసిస్టెంట్ పెట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయటంతో అర్హురాలికి పథకం వర్తించని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఈ-బీసీ నేస్తం పథకానికి సంబంధించిన నగదును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా, అర్హుల జాబితాలో సుంకర అనిత పేరు లేకపోవటంతో అవాక్కయిన కుటుంబసభ్యులు వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావును రెండు, మూడు సార్లు అడిగినా స్పందించలేదన్నారు. గట్టిగా నిలదీసి అడగగా అసలు అప్లికేషన్ నాకు ఇవ్వలేదు ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని సమాధానం ఇచ్చాడు. వెల్ఫేర్ అసిస్టెంట్ చేసిన పనికి పథకానికి అర్హులం కాలేకపోయామని గుర్తించి మంగళవారం ఎంపిడివో కె.వి సుబ్బారావుకు, పంచాయతీ కార్యదర్శి రమాదేవికి వినతిపత్రాన్ని అందజేసి తమ సమస్యను వివరించారు.

20 నుండి వ్యవసాయ విస్తరణ సలహా మండలి సమావేశాలు

ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం పోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలత

ప్రజాశక్తి-ఘంటసాల

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కష్ణా మండలాలకు సంబంధించి వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశాలు ఈ నెల 20, 21వ తేదీల్లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లామ్‌ఫాం ఆడిటోరియంలో జరగనున్నాయని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం పోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత చెప్పారు. 2022లో చేపట్టిన కార్యక్రమాలు, శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు, ఆయా జిల్లాల్లో రైతులు ఎదుర్కొన్న సమస్యలు, శాస్త్రవేత్తలు చూపించిన



ప్రత్యామ్నాయ మార్గాల గురించి నివేదిక సమర్పించనున్నారని వివరంచారు. దీనిపై చర్చించి భావిష్యతులో తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారన్నారు. 2023-24లో పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు, ప్రణాళికపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారన్నారు. ఆంగ్రు అధికారులతో పాటు కృష్ణా మండలంలోని శాస్త్రవేత్తలు ఆరు జిల్లాల వ్యవసాయ అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈసమావేశాల్లో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పి. శ్రీలత కోరారు.

పిఎంశ్రీకి ఎకెటిపి, మోటూరు పాఠశాలలు ఎంపిక

ప్రజాశక్తి-గుడివాడ

దేశవ్యాప్తంగా రూ.20వేల కోట్లతో 14500 పాఠశాలల్లో చేపట్టిన ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ-2023-24) పథకానికి గుడివాడలోని ఏకెటిపి మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, మోటూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు కేంద్ర విద్యా శాఖ విడుదల చేసిన మొదటి ఫేజ్‌లో ఎంపికయ్యాయి. జాతీయ విద్యా విధానాన్ని అమలు పరచడానికి ఈ పాఠశాలలు వేదికగా మారుతాయి. 2021-22 యూ-డైస్ లెక్కలు ప్రకారం ప్రాథమికంగా పాఠశాలలు ఎంపిక జరిగింది. ఎంపికైన పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయిస్తుంది. డిజిటల్ బోధన, ప్రయోగశాలలు, లైబ్రరీ, స్పోర్ట్స్ ఎక్విప్మెంట్, ఆర్ట్ రూమ్, ఉపాధ్యాయులకు శిక్షణతో పాటు ఐదేళ్ల వరకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తారు. ఈ పథకం ద్వారా ఈ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో అన్ని సౌకర్యాలతో విద్య అందుబాటులోకి వస్తుంది. పాఠశాలలు సేంద్రియ జీవనశైలిని ఏకీకృతం చేయడంతో వీటిని హరిత పాఠశాలలుగా రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది.

అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు 5వ రోజు మంగళవారం పరిశ్రమలకు, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ గోడౌన్లలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులోని పద్మనాభ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ ఏజెన్సీ, నందివాడ మండలం తమిరిశలోని ఉమా స్పిన్ టెక్స్, బస్టాండ్ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, ం మల్లాయపాలెం హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. గుడివాడ మండలం దొండపాడు, మోటూరు, నందివాడ మండలం రుద్రపాక, పోలికొండ గ్రామాల ప్రజలకు అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి జె.ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎండలను అధిగమించేందుకు ముందస్తు చర్యలు : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: వేసవి ఎండలను అధిగమించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, వడదెబ్బ బారిన పడకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యల పై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిని దష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ముఖ్యంగా బస్టాండ్లు, షాపింగ్ మాల్స్ వద్ద స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఎఎన్ఎంలతో సమన్వయం చేసుకుని వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. వేసవిలో విద్యుత్ అవసరం అధికంగా ఉంటుందని, విద్యుత్ కి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్ బంకుల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల అధికారులకు సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి ఎలాంటి కొరత లేకుండా ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా నీటి తొట్టెలు యేర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పబ్లిక్ రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా. మున్సిపల్ కమీషనర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. వడదెబ్బ, అతిసారం లాంటి సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు వెంటనే స్పందిస్తూ తక్షణ సేవలందించాలన్నారు.సాధారణంగా వచ్చే వ్యాధులకు సరైన సమయంలో చికిత్స అందించి చర్యలు తీసుకోవాలన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుట్కర్, డిఆర్ఓ కే. మోహన్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ డి.వి.రమణ, డిఎఒ జె.సునీత పాల్గొన్నారు.



బిజినెస్ నెట్‌వర్క్ క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కోవిడ్ తరువాత వర్తక, వ్యాపారస్తులు తమ వ్యాపారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి సరైన పరిష్కారం చూపి, వారి వ్యాపారం పూర్వ దశకు వచ్చే విధంగా బిజినెస్ నెట్‌వర్క్ క్లబ్ (బిఎన్‌సి) కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపకులు అమిత్ జిందాల్ అన్నారు. నగరంలోని ఓ హెూటల్‌లో విజయవాడ బిజినెస్ నెట్‌వర్క్ క్లబ్ మంగళవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా అమిత్ జిందాల్ మాట్లాడుతూ ఒకప్పుడు విజయవాడ నగరం వర్తక, వ్యాపార సంస్థలకు దేశంలోనే ప్రసిద్దిగా ఉండేదన్నారు అయితే కోవిడ్ తరువాత వివిధ వ్యాపారస్తులు తమ వ్యాపార లావాదేవీలు సక్రమంగా లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయితే వ్యాపారస్తుల మద్య వారదిగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యాపార విస్తరణకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తమ సంస్థలో 153 మంది సభ్యులతో ప్రారంభించామని త్వరలో గుంటూరు, విశాఖపట్నం, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు కూడా విస్తరించి వ్యాపారస్తులకు వారధిగా ఉంటూ వారి వ్యాపార అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు సహకారం అందించడంతో పాటు వ్యాపారాభివృద్ధికి సంబంధించి అవసరమైన వారికి వివిధ నిపుణులతచే తగిన విధంగా శిక్షణ కూడా ఇప్పించి వారి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే తమ క్లబ్‌లోని సభ్యులు తమ వ్యాపారాన్ని అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో మరింత మందిని సభ్యులగా చేర్చుకుని సంస్థ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు , నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు బైపాస్ రోడ్డు, ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో గల మసీదులో ముస్లిం సోదరులకు సిపిఎం నాయకులు విఫ్తార్ విందు ఇచ్చారు. రంజాన్‌ను పురస్కరించుకుని ఉపవాసం ఉండే ముస్లింలకు బిస్కెట్లు, పండ్లు అందజేశారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంతంగి శ్రీనివాసరావు, చెరుకు సత్యనారాయణ, పంమ్మి లక్ష్మణరావు, మోటూరి చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి 23న అర్హత పరీక్ష

ప్రజాశక్తి-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హత పరీక్ష ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి కె.పద్మజ ఒక ప్రకటన తెలిపారు. ఐదో తరగతికి 1798 మంది, జూనియర్ ఇంటర్మీడియట్‌కు 1570 మంది ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు సెంటర్లలో ప్రవేశ పరీక్షకు హాజరుకాబోతున్నారని పేర్కొన్నారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, జూనియర్ ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా సమయానికి అరగంట ముందుగానే సంబంధిత పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని కోరారు.



రోగ నిర్ధారణలో మాలిక్యులర్ బయాలజీకి ప్రాధాన్యత

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

రోగ నిర్ధారణలో మాలిక్యులర్ బయాలజీ ప్రాముఖ్యత, జన్యు పరీక్షల ప్రాధాన్యత ఎంతో ఉందని ప్రముఖ వైద్యులు డాక్టర్ క్యూ హసన్, డాక్టర్ గురు ప్రసాద్ అన్నారు. తాడిగడపలోని కామినేని హాస్పటల్స్ నందు డయాగ్నోస్టిక్స్‌లో తాజా పురోగతులపై నిరంతన విద్యా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు జన్యు పరీక్ష, ఆటో ఇమ్యూన్ వ్యాధి, మల్టీప్లెక్స్ పీసీఆర్, హెచ్ఐవీ పీసీఆర్, హెపటైటిస్ బీ అండ్ సీ, వైరల్ లోడ్, హెచ్ఎల్ఎ క్రాస్, మ్యాచింగ్ వంటి వివిధ వ్యాధులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణపై వివరించారు. కామినేని హాస్పటల్స్ సీఈవో డాక్టర్ నవీన్ మాట్లాడుతూ డయాగ్నోస్టిక్స్‌లో ఎన్నో అత్యాధునిక మార్పులు వస్తున్నాయని వాటి గురించి వైద్యులకు తెలియచేసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

22, 23 తేదీల్లో పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్ద గల సర్వోత్తమ భవన్‌లో ఈ నెల 22, 23 తేదీలలో ఉచిత పుస్తకాల పంపిణీ జరుగుతుందని సంఘం ప్రదాన కార్యదర్శి డాక్టర్ రావి శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సాధారణ గ్రంథాలతో పాటు తత్వశాస్త్రం, మతాలు, ఆధ్యాత్మిక, సాంఘిక, భాష, ఇంజనీరింగ్, వైద్య, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, తెలుగు, ఆంగ్ల సాహిత్య గ్రంథాలు, చరిత్ర, బాల సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం, తదితర పుస్తకాలు ఉంటాయన్నారు. తత్వశాస్త్ర గ్రంథాలు 2200, మత ఆధ్యాత్మిక గ్రంథాలు 7400, సాంఘిక శాస్త్రాలు 3300, శాస్త్ర సాంకేతిక శాస్త్రాలు 5వేలు, ఆంగ్ల తెలుగు సాహిత్య గ్రంథాలు 5800, చరిత్ర గ్రంథాలు 1800, ఇంకా సుమారు 8వేలకుపైగా ఇంజనీరింగ్, మెడికల్, మేనేజ్‌మెంట్, బాల సాహిత్య, వ్యక్తిత్వ పోటీ పరీస్క్షలకు సంబంధించిన పుస్తకాలు ఉంటాయన్నారు. పుస్తకాలతో పాటు పదవ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన వివిధ విద్యా సంస్థల స్టడీ మెటీరియల్స్‌తో కలిపి దాదాపు 50 వేలకుపైగా పస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పంపిణీ ఉంటుందన్నారు. ఎవరైనా వచ్చి రెండు పుస్తకాలను ఎంపికచేసుకుని తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అరుదైన ప్రస్తుతం ఎక్కడా లభించని పుస్తకాలు పోటీ పరీక్షలకు హాజరయ్యే వారితో పాటు, వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే వారికి కూడా ఉపయోగడపే విధంగా వేలాది పుస్తకాలు ఈ ప్రదర్శనలో ఉంటాయన్నారు. నగర పౌరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రూరల్‌లో 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండలంలో వైసీపీ సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు (కోట్లు) ఆధ్వర్యంలో రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, నున్న,తదితర గ్రామాల్లో కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది.నున్న పీఏసీఎస్ అధ్యక్షుడు, పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'జగనన్నె మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నున్నలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు ప్రత్తిపాటి రవీంద్ర(నాని) మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా తన మేనిఫెస్టోలో లేని పథకాలను కూడా అమలు చేశారన్నారు. ఇంటింటికి వెళ్లిన సందర్భంగా జగన్ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పథకాల అమలు తీరును ప్రశంసిస్తున్నారన్నారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నున్న పంచాయతీ సభ్యుడు ప్రత్తిపాటి సుందరయ్య, తగరం రవీంద్ర పాల్గొన్నారు.

సెవెన్ అప్ సరికొత్త ఉత్పత్తులు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

వేసవిలో దాహార్తిని తీర్చుకునేందుకు రిఫ్రెషింగ్ డ్రింక్ 7అప్ సరికొత్త రుచులతోనూతన ఉత్పత్తులను తీసుకువచ్చిందని దీనికి బ్రాండ్ అంబాసిడర్‌గా అనిరుధ్‌ను నియమించినట్లు సంస్థ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ నసీబ్ పురి ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికప్పుడు నూతన రుచులను అందించే సెవన్‌అప్ ఈవేసవిలో సరికొత్తగా ఎనర్జీ డ్రింగ్‌కు అందిస్తున్నామన్నారు. ఎనర్జీ డ్రింగ్ గురించి వినియోగదారులకు తెలియచేసేందుకుగాను వివిధ వ్యక్తులను బ్రాండ్ అంబాసిడర్లుగా నియమిస్తున్నామని అందులో భాగంగానే ప్రముఖులు అనిరుధన్‌ను నియమించినట్లు తెలిపారు.

అవినీతికి తావు లేకుండా పౌష్టికాహారం అందిస్తాం

ఆహార కమిషన్ సభ్యులు గంజి మాలాదేవి



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించి తద్వారా మెరుగైన సమాజం నిర్మించే దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాలా దేవి అన్నారు. మంగళవారం నగరం లోని ఫుడ్ కమిషన్ కార్యాలయంలో అభిమానులు ఉద్యోగుల మధ్య గంజి మాలాదేవి ఫుడ్ కమిషన్ మెంబర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతికి తావులేంకుండా సక్రమంగా పేదలకు బడగు బలహీన వర్గాల ఆహారాన్ని అందించే విధంగా కషి చేస్తానని ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాలాదేవి అన్నారు. ఫుడ్ కమిషన్ లో నాలుగు విభాగాలు గా ఉన్నాయని ఆ నాలుగు విభాగాలలో అవినీతికి తావు లేకుండా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు పౌష్టికాహారం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులు అందరికీ సరఫరా అయ్యేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ఆయన నాపై ఎంత నమ్మకంతో ఈ గురుతరమైన బాధ్యతను తనకు అప్పగించారని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ కార్యక్రమాలు అందాల చూస్తానని అన్నారు. పౌష్టికాహారం, బాలామతం గర్భిణీ స్త్రీలకు బిడ్డలు ఎదుగుదలకై సమతుల్యమైన ఆహారం సరఫరా చేస్తామన్నారు. హాస్టల్‌లో తన తనిఖీ చేస్తూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరైన మోతాదులతో అందుతుందో లేదో తనిఖీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ఆహారం దళారులకు అందకుండా విద్యార్థులకు సక్రమంగా అందాల అనే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో కలసి నిర్మాణాత్మకంగా పని చేస్తామని అన్నారు. ఈ పదవి రావటానికి కారణమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, చైర్మన్ విజయ ప్రతాప్ కి, ఏ ఎస్ ఓ కి కతజ్ఞతలు తెలిపారు.